ప్రతిపక్షం

www.prathipaksham.in

SPECIAL EDITION

ఆదివారం 22.03.2026 | Published From Hyderabad | సంపుటి: 19 సంచిక: 2 పేజీలు: 4 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



బహుళ ప్రయోజన కర్మాగారం

పామాయిల్ రైతులకు వరం

- గంటకు 120 టన్నుల క్రషింగ్ సామర్థ్యం
- 40 వేల ఎకరాల దిగుబడి ప్రాసెస్ చేసేలా నిర్మాణం
- వ్యర్థాలతో నాలుగు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- తెలంగాణలో మొదటి శూన్య ద్రవ విసర్జన ప్రాజెక్ట్
- ప్రభుత్వ రంగంలో మొదటి పామాయిల్ రిఫైనరీ
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 22వ తేదీన ప్రారంభం

కత్తుల లక్ష్మారెడ్డి, సిద్దన్నపేట

ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు స్థానికంగా మార్కెట్ సౌకర్యాన్ని కల్పించి రైతులకు నిరంతర స్థిర ఆదాయాన్ని అందించేందుకు సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రూ.300 కోట్లు వెచ్చించి 62 ఎకరాలలో ఈ కర్మాగారం నిర్మించారు. ఈ నెల 22 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కర్మాగారాన్ని ప్రారంభించనున్నారు. అదే రోజు ఫ్యాక్టరీని, నాలుగు మెగావాట్ల విద్యుత్ ప్లాంటును ప్రారంభించి రూ.80 కోట్లతో ఏర్పాటు చేసే పామాయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేస్తారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పామాయిల్ ఉత్పత్తిని ప్రారంభించేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు. ఇక్కడ నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తెలంగాణ రాష్ట్రంలో మూడవది కాగా రాష్ట్రంలోనే అతి పెద్దది. తెలంగాణ రాష్ట్రానికి మధ్యలో ఉండటం వల్ల ఈ ప్రాంతం అతి పెద్ద వ్యవసాయ పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

గంటకు 120టన్నుల ప్రాసెసింగ్

అధునాతన యంత్రాలతో నిరూపితమైన మలేషియా

...:: మిగతా 2లో



ఆరు గ్యారెంటీలు కాదు..

అర గ్యారెంటీ కూడా అమలు కాలేదు: కేటీఆర్

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, మార్చి 21: ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారమే ప్రైవేటు బిల్లు : సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని, అభయహస్తం అనే దస్త్రంపై రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీల పై సంతకం జరిగిందని చెప్పించారని, ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశ పెట్టనున్నామని ప్రకటించారు.



డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడి 100 వైపు పయనించడం, పారిశ్రామిక ఇంధన ధరలు విపరీతంగా పెరగడం - ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు. రాబోయే ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటారు. మోదీ ప్రభుత్వం దీనిని సాధారణం (నార్మల్) అని పిలవొచ్చు. కానీ వాస్తవం ఏంటంటే ఉత్పత్తి, రవాణా మరింత ఖరీదైనవిగా మారుతాయి. ఎంఎస్ఎంఈలు అత్యంత తీవ్రంగా దెబ్బతింటాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. ఎఫ్ఐఐల డబ్బు మరింత వేగంగా బయటకు తరలిపోతుంది. ఇది స్టాక్ మార్కెట్‌పై మరింత ఒత్తిడిని పెంచుతుంది. మరో మాటలో చెప్పాలంటే ఇది ప్రతి కుటుంబంలోని ఉన్న వ్యక్తి జేబుపై ప్రత్యక్షంగా, తీవ్రంగా ప్రభావం చూపడం ఖాయం. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు కూడా పెరుగుతాయి.

\- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత



"ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెస్కియాన్‌తో మాట్లాడి ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగలు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయని ఆశిస్తున్నాను. ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే మౌలిక సదుపాయాలపై దాడులను ఖండించాను."

\- ప్రధాని మోదీ, ఎక్స్ పోస్టు